మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## మాజీ మంత్రి నాగంను పరామర్శించిన కేటీఆర్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** మాజీ మంత్రివర్యులు, సీనియర్ నాయకులు నాగం జనార్ధన్‌రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. అనారోగ్యంతో గత కొంత కాలంగా చికిత్స పొందుతున్న నాగం జనార్ధన్‌రెడ్డిని మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, జగదీశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బాల్క సుమన్‌లతో పాటు పలువురు నాయకులు నాగంను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## వట్టెం వెంకన్న సన్నిధిలో కలెక్టర్ సంతోష్



వట్టెం ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కలెక్టర్

**బిజినేపల్లి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** వట్టెం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దేవస్థాన పాలక మండలి తరపున సందడి ప్రతాప్‌రెడ్డి, సందడి దేవేందర్‌రెడ్డి కలెక్టర్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రధాన అర్చకులు ప్రసాద్‌స్వామి ఆధ్వర్యంలో కలెక్టర్ పూజలు నిర్వహించారు. అర్చక బృందం శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు కలెక్టర్‌కు ఆశీర్వచనాలు అందజేశారు. రెండు గంటలపాటు ఆలయ పరిసరాల్లో గడిపిన కలెక్టర్ వట్టెం ప్రకృతి రమణీయత, ఆహ్లాదకర వాతావరణంలో ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకోవడం జిల్లాకే గర్వకారణమన్నారు.



# ఆదాయం తగ్గింది

- 2023ఆగస్టు వరకు 69,904 డాక్యుమెంట్లు, రూ.182కోట్ల ఆదాయం
- ఈ యేడాది ఆగస్టు నాటికి 67,477 డాక్యుమెంట్లు రూ.154 కోట్ల ఆదాయం
- మహబూబ్‌నగర్ అత్యధికం..అలంపూర్ అత్యల్పం
- గతేడాదితో పోలిస్తే సుమారు రూ.28కోట్లు రిజిస్ట్రేషన్ శాఖకు తగ్గిన వైనం
- రిజిస్ట్రేషన్ శాఖపై ఎన్నికల ప్రభావం

### జడ్చర్ల రెండో స్థానం..

జడ్చర్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి స్టాంపులు, రిజిస్ట్రేసన్ శాఖకు పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరతున్నది. గత ఆర్థిక సంవత్సరంలోనూ కేవలం ఆగస్టు వరకు జడ్చర్లలో 11905డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయగా రూ.39.55కోట్ల ఆదాయం సమకూరగా ఈ యేడాది ఆగస్టు వరకు జడ్చర్ల ఎస్ఆర్‌వోలో 10402 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయగా రూ.35.21కోట్ల ఆదాయం వచ్చింది. జడ్చర్ల మీదుగా జాతీయ రహదారి వెళ్లడం జిల్లా కేంద్రానికి అతి దగ్గరలో ఉండడం, హైదరాబాద్‌కు కేవలం 80కి.మీ.దూరంలో ఉండడం, సెజ్ ఏర్పాటు కావడంతో రియల్ రంగానికి మరింత ఊతాన్నిచ్చింది. గత పదేండ్లల్లో జడ్చర్లలో ఊహించని విధంగా పొలాలు, ప్లాట్ల ధరలు పెరిగాయి. పదేండ్ల కింద రూ.2వేల గజం ఉన్న స్థలం ఏకంగా 20వేలకు పెరిగిందంటే ఆశ్చర్యం చెందాల్సిన అవసరం లేదు. ఇలా జడ్చర్లనుంచి ఆదాయం వచ్చే శాఖల్లో రిజిస్ట్రేషన్ శాఖకు ముందువరసలో ఉంటుంది.

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రిజిస్ట్రేషన్, స్టాంప్‌ల శాఖకు స్వల్పంగా ఆదాయం తగ్గింది. గతేడాది జనవరి నుంచి ఆగస్టు వరకు 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల(ఎస్ఆర్‌వో)ల్లో 69,904 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయగా శాఖకు రూ.182కోట్ల ఆదాయం వచ్చింది. అదే విధంగా ఈ యేడాది ఆగస్టు నెలాఖరువరకు 67,477డాక్యుమెంట్లు రూ.154 కోట్ల ఆదాయం సమకూరినట్లు అధికారులు చెబుతున్నారు. సుమారు రూ.28కోట్ల ఆదాయం క్షీణించింది. స్థిరాస్థి రంగంలో స్తబ్దత చోటుచేసుకోవడంతో ఆస్తుల క్రయవిక్రయాలు మందిగించినట్లు తెలుస్తున్నది.

**మహబూబ్‌నగర్ అత్యధికం..**

మహబూబ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గతంలోనూ మిగతా ఎస్ఆర్‌వోలతో పోల్చితే ఆదాయం ఎక్కువగా వచ్చేది. 2024జనవరి నుంచి 2024ఆగస్టు వరకు ఉమ్మడి జిల్లాలోని 12ఎస్ఆర్‌వో కార్యాలయాల్లో మహబూబ్‌నగర్(ఆర్ఓ)లో 11247 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయగా రూ.34.66కోట్ల ఆదాయం సమకూరింది. అత్యల్పంగా అలంపూర్‌లో 1293 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయగా రూ.166.9లక్షల ఆదాయం సమకూరింది. రెండో స్థానంలో ఆత్మకూరు ఎస్ఆర్‌వోలో 1636 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయగా శాఖకు రూ.185.54లక్షల ఆదాయం వచ్చింది.

**ఎన్నికల నేపథ్యంలో..**

డిసెంబర్‌లో శాసనసభ ఎన్నికలు, ఏప్రిల్‌లో ఎంపీ ఎన్నికలు జరగడం కొంత మేర రిజిస్ట్రేషన్ శాఖపై ప్రభావం చూపినట్లు తెలుస్తున్నది. ఎన్నికలు ఉంటే సహజంగానే రిజిస్ట్రేషన్లు తక్కువగా జరుగుతాయి. అదేవిధంగా భవన నిర్మాణ రంగంలో వ్యయం పెరగడం, అమ్మకాలు తగ్గడం జరగడంతో లావాదేవీలు తగ్గాయి. దీంతో రిజిస్ట్రేషన్, స్టాంపుల డ్యూటికి ఆదాయం క్షీణించింది.

**ఎస్ఆర్‌వోల వారీగా జనవరి2024-ఆగస్టు2024 రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లు, వచ్చిన ఆదాయం**

| ఎస్ఆర్‌వో | డాక్యుమెంట్లు | రూ.లక్షల్లో |
|---|---|---|
| అచ్చంపేట | 2766 | 442.94 |
| అలంపూర్ | 1293 | 166.9 |
| ఆత్మకూరు | 1636 | 185.54 |
| గద్వాల | 10063 | 1883.31 |
| జడ్చర్ల | 10402 | 3521.64 |
| కొల్లాపూర్ | 2608 | 331.03 |
| కల్వకుర్తి | 6114 | 1232.04 |
| నాగర్‌కర్నూల | 5041 | 989.85 |
| నారాయణపేట | 5272 | 971.11 |
| వనపర్తి | 9453 | 1873.15 |
| యం.నగర్(ఆర్ఓ) | 11247 | 3466.61 |
| మక్తల్ | 1582 | 393.37 |
| మొత్తం | 67,477 | 15457.49 |

**(ఎస్ఆర్‌వోల వారీగా జనవరి2023- ఆగస్టు2023 వరకు వచ్చిన ఆదాయ వివరాలు రూ.లక్షల్లో..)**

| ఎస్ఆర్‌వో | డాక్యుమెంట్లు | రూ.లక్షల్లో |
|---|---|---|
| అచ్చంపేట | 2602 | 332.44 |
| అలంపూర్ | 1477 | 194.7 |
| ఆత్మకూరు | 1874 | 248.66 |
| గద్వాల | 9508 | 1837.26 |
| జడ్చర్ల | 11905 | 3955.91 |
| కొల్లాపూర్ | 2377 | 311.55 |
| కల్వకుర్తి | 6221 | 1581.05 |
| నాగర్‌కర్నూల్ | 5389 | 895.99 |
| నారాయణపేట | 5099 | 1277.12 |
| వనపర్తి | 11385 | 2745.14 |
| యం.నగర్(ఆర్ఓ) | 10168 | 4368.92 |
| మక్తల్ | 1899 | 508.14 |
| మొత్తం | 69904 | 18256.88 |



## కష్టపడితే బంగారు భవిష్యత్తు

- విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : ఎమ్మెల్యే యెన్నం
- చదువును మించిన ఆస్తిలేదు
- సగర సంఘం సేవా కార్యక్రమాలు అభినందనీయం
- మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ
- సగర సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేత



విద్యార్థులకు పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** భవిష్యత్తులో ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని సగర కాలనీలో సగర భవనంలో సగర సంఘం ఆధ్వర్యంలో సగర ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమంలో పాల్గొని సగర విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టపడ్డ వారికి భవిష్యత్తు బంగారు మయమవుతుందని చిన్నప్పటి నుంచి క్రమశిక్షణతో కష్టపడి చదివితే మంచి జీవితం లభిస్తుందని ఆయన విద్యార్థులకు తెలిపారు.

**చదువును మించిన ఆస్తిలేదు : ఎంపీ డీకే అరుణ**

ఈ లోకంలో చదువుకు మించిన ఆస్తి లేదని, చదువు ఒకరు దోచుకెళ్లే సొత్తు కాదని బాగా చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్ ఎనుగొండ కమ్యూనిటీ హాల్‌లో సగర (ఉప్పర) సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎంపి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వతహాగా తమ కాళ్లమీద తాము నిలబడేలా విద్యార్థులు చదవాలి, ఎదగాలి, తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తరపున అందిస్తున్న విశ్వకర్మ, లోన్స్ వంటి ప్రతి పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ పథకాల ఫలాలు విద్యార్థులు ప్రజలకు అందేలా నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని చెప్పారు. రాజకీయా ల్లో డబ్బే ప్రధానమైందని, రాజకీయ పరంగా అవకాశం రావాలి అంటే ప్రజలకు అందుబాటులో ఉండాలని, రాజకీయ నాయకుడు పబ్లిక్‌తో కనెక్టివిటీ కలిగి ఉండాలన్నారు. కుల సంఘాలు అంటే రాజకీయాలు చేసే ఈ రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాజకీయాల్లో డబ్బు కీలకంగా మారిందని, కానీ 70 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నప్పటికీ తమకు ఆ అవసరం రాలేదన్నారు. ప్రజల్లో ఉంటే డబ్బు పని చేయదని, తనని ఓడించాలని ఇక్కడ సీఎం రేవంత్ కోట్లు ఖర్చు పెట్టినా నన్ను ఓడించలేకపోయారని, ఏ సమస్యతో వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉన్నాను కాబట్టే నన్ను ఎంపిగా ఆదరించారని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్, జిల్లా అధ్యక్షులు ప్రణీల్‌చంద్, నాయకులు సత్యం, పర్వతాలు, నారాయణ, గోపాల్, బిసి సమాజ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌సాగర్, సవారి సత్యం పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై దాడులు

- 17 బైకులు, 8 మొబైల్ ఫోన్లు, నాలుగు పందెం కోళ్లు, 13 వేల నగదు స్వాధీనం
- పదిమందిపై కేసు నమోదు.. పరారీలో మరికొందరు




వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ బుర్రి శ్రీనివాస్, స్వాధీనపరచుకున్న ద్విచక్ర వాహనాలు (ఇన్‌సెట్లో)


**బిజినపల్లి, సెప్టెంబరు 15, ప్రభాతవార్త :** మంగనూరు శివారులోని చింతలబండ అటవీ ప్రాంతంలో కోడి పందాలు నిర్వహిస్తున్న స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఆదివారం సాయంత్రం నాగర్‌కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ తెలిపారు. నిర్మానుష ప్రాంతం లో దాదాపు 30మంది వ్యక్తులు కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు స్థావరంపై దాడులు నిర్వహించి 10 మంది నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిర్వాహకుడు చేగుంటకు చెందిన గంటల నరేష్ సంఘటన స్థలం నుంచి తప్పించుకున్నట్లు వివరించారు. ఈ దాడుల్లో 17 బైకులు, 8 మొబైల్‌ఫోన్లు, నాలుగు పందెం కోళ్ళు, 13 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సంఘటన స్థలంలో నిర్వాహకులు బైకులు వదిలి పరారు కావడంతో బైకులను ట్రాక్టర్లలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గత జూన్ నెలలో వట్టెం సవమీ పంలో పెద్ద ఎత్తున పేకాట అడుతున్న 18మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు. పేకాట, కోడిపందెం, జూదాలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని సూచించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. దాడుల్లో సీఐ కనకయ్యగౌడ్, ఎస్సై నాగశేఖర్‌రెడ్డి, తిమ్మాజిపేట ఎస్సై నరెందర్‌రెడ్డితో పాటు పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## డిజేలకు అనుమతి లేదు

- శాంతియుతంగా నిమజ్జనం జరుపుకోవాలి
- ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే చర్యలు
- పోలీస్ సిబ్బందికి ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలి
- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్





కృష్ణారెడ్డి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి, ఎంపీ మల్లురవి, జి చిన్నారెడ్డి,ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్‌పర్సన్



## దేవరకద్ర ఎమ్మెల్యేకు సీఎం పరామర్శ

- దమగ్నాపూర్‌లో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ద్వాదశదినకర్మకు హాజరు
- కుటుంబ సభ్యులను పరామర్శ
- చిత్రపటానికి నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**చిన్నచింతకుట,సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ద్వాదశదినకరమ్మకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం సీసీకుంట మండలం దమగ్నాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం హాజరై కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మధుసూదన్‌రె రెడ్డి కుటుం బ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడొద్దంటూ కుటుంబ సభ్యు ల్లో మనోధైర్యం నింపారు. మధ్యాహ్నం హెలీక్యాప్టర్ ద్వారా దమగ్నా పూర్ చేరుకున్న సీఎంకు మంత్రి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, నాయ కులు స్వాగతం పలికారు. బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి హెలీక్యాప్టర్ లో దమగ్నాపూర్ చేరుకున్న సీఎం కార్యక్రమం అనంతరం తిరిగి హెలీక్యాప్టర్‌లోనే బేగంపేటకు చేరుకున్నారు. సీఎం రాక నేపథ్యంలో ఎస్పీ జానకీ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా ఒంటిగంటకు దమగ్నాపూర్‌కు చేరు కుని అక్కడినుంచి పోలీసులు ఏర్పాటు చేసిన కాన్వాయ్‌లో ఒక గంట పది నిమిషాలకు దేవరకద్ర ఎమ్మెల్యే స్వగృహానికి చేరుకుని అక్కడ స్వర్గీయ కృష్ణారెడ్డి 12రోజుల దినకర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి జి. కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 1:45 నిమిషాలకు దమగ్నాపూర్ నుంచి సీఎం రేవంత్ హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు బయలుదేరారు. సీఎంతోపాటు మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, ఎంపీ మల్లురవి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, తూడి మేఘారెడ్డి, కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి, కశిరెడ్డి నారాయణరెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, చిట్టెం పర్ణికారెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, గద్వాల జెడ్పీ చైర్‌పర్సన్ సరితాతిరుపతయ్య, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, మహబూబ్‌నగర్,వనపర్తి కలెక్టర్లు విజయేంద్ర బోయి, ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఎస్ మోహనారావు, ఎస్పీ జానకీ ఉన్నారు.

## వక్ఫ్ సవరణలపై తప్పుడు ప్రచారలొద్దు

- నిరుపేద ముస్లింలకు న్యాయం చేసేందుకు వక్ఫ్ బోర్డులో సవరణలు
- పాలమూరు ఎంపీ డీకే అరుణ

**కొత్తకోట, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** వక్ఫ్ సవరణపై తప్పుడు ప్రచారలొద్దని, నిరుపేద ముస్లింలకు న్యాయం చేసేందుకు వక్ఫ్ బోర్డు లో సవరణలు చేస్తుం దని పాలమూరు ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. ఆదివారం కొత్తకోటలోని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ అరుణ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు భూ బాధితులు, అన్ని వర్గాల అభిప్రాయాలూ తెలుసుకునేందుకే జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటయిందన్నారు. దేశంలోని అన్ని వర్గాల జేపీసీ వాదనలు వింటోందని, ఇక్కడి నుంచి కూడా మీ అభిప్రాయాల్ని తెలపవచ్చని, అలాంటి వారి కోసం ఈ కమిటీ నిర్వహిస్తామని చెప్పారు. మీరు పంపే రిప్రెసెంటేషన్‌లోని సమస్య తీవ్రతను బట్టి జాయింట్ పార్లమెంట్ కమిటీ మీ అభిప్రాయాలూ తెలుసుకుంటుందని పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు సవరణలపై కొందరు ముస్లింల భూములు లాక్కుంటారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని తేల్చి చెప్పారు. బిజెపిని మతతత్వ పార్టీగా ముద్ర వేసి కొందరు లబ్ధిపొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. వక్ఫ్ బాధితుల్లో ముస్లింలు, హిందువులు, అన్ని వర్గాల ప్రజలు ఉన్నారన్నారు. ఇప్పుడున్న వక్ఫ్ చట్టం ద్వారా ఏ ఒక్క నిరుపేద ముస్లింలకు లాభం జరగడం లేదన్నారు.

**సభ్యత్వాలు వేగవంతం చేయండి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అరుణ

భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సభ్యత్వల నమోదు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. కొత్తకోట మండలంలో భారీ మొత్తంలో సభ్యత్వాలు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. అనంతరం కొత్తకోటలో పలు వినాయక మండపాలను దర్శించుకున్నారు. కార్యక్రమంలో రాజవర్ధన్ రెడ్డి,బీజేపీ కౌన్సిలర్లు భరత్ భూషణ్,నారాయణమ్మ సబ్బి రెడ్డి, వెంకట్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి, కో ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాధవ రెడ్డి, బాలస్వామి, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ మంచినీటి లీకేజీ పట్టించుకోరా...

**ఆత్మకూర్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలోని ప్రధాన రహదారిపై మంచినీటి పైపు లీకేజీ కావడంతో నీరు వృధాగా పోతున్నా పట్టించు కునే వారే కరువయ్యారం టూ పట్టణ ప్రజలు విమర్శల వర్షం గుప్పిస్తున్నారు. మున్సిపల్ పాకలవర్గం ఆధ్వర్యంలో ప్రతి వారం శుక్రవారం మంగళవారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికి పారిశుధ్యం మీద దృష్టి మరల్చడమే కాకుండా మంచినీటి పైపులు లీకేజీ కావడంతో ప్రజల రోగాలు బారినపడే అవకాశం ఉందని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు.ప్రధాన రహదారిపై బస్టాండ్ ఇన్ గేట్ వద్ద మంచినీటి పైపు లీకేజీ కావడంతో చుట్టుపక్కల వ్యాపార వర్గాల వారు అదే నీటిని వాడుకుంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్పర్సన్ దృష్టి సారించి ప్రధాన రహదారిపై లీకేజీ అవుతున్న మంచినీటి పైపులకు మరమ్మత్తులు చేయించి నీరు వృధా కాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఆత్మకూరులోని ప్రధాన రహదారిపై
మంచినీటి పైపు లీకేజీ కావడంతో నీరు పట్టుకుంటున్న దృశ్యం

### మట్టి గణనాథులను పూజించండి

## పర్యావరణాన్ని కాపాడండి : డాక్టర్ రమ్య

**కల్వకుర్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** మట్టి గణనాథులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మానవత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమ్య అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీలోని ప్రతిష్టించిన మట్టి గణపతిని మానవత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమ్య, సభ్యులు డాక్టర్ శరత్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి గణపతులను పూజించాలని, దానితో పర్యావరణం కలుషితం కాదన్నారు. వచ్చే నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలందరు మట్టి గణనాథులను పూజించాలన్నారు. అదే విధంగా ఫౌండేషన్ సభ్యులు చంద్ర, సందీప్‌లు సందర్శించి వెండి నాణాన్ని బహుకరించారు. కార్యక్రమంలో చైతన్య, విజయలక్ష్మి, శ్వేత, కల్వ లక్ష్మి, ప్రభావతి లక్ష్మి, స్వప్న, చరిత, కళమ్మ, వెంకటమ్మ, శ్రావణి, జంగయ్యగౌడ్, శ్రీనివాసులు, ఉపేందర్, కృష్ణయ్య, అజయ్ తదితరులు ఉన్నారు.



వినాయక మండపం వద్ద
మానవత ఫౌండేషన్ చైర్మన్, సభ్యులు, నిర్వాహకులు

## రక్తదాన శిబిరం ప్రారంభం చేసిన ఎస్ఐ

**పెబ్బేర్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** పెబ్బేర్ మండలంలో మస్జిద్ ఏ మూస యూత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచానికి శాంతి సహనం సేవ సద్గుణాలను ప్రబోధించిన మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెబ్బేర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. రక్తదాన శిబిరానికి 30 మంది దాకా యువకులు రక్తదానం ఇవ్వడం జరిగింది. ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సేవాగుణంతో కుల మాతాలకి అతీతంగా మంచి పేరు తెచ్చుకోవాలని ఈ దేశ అభివృద్ధి కోసం కులమాతాలకతీతంగా ఎంతోమంది సేవ చేసి మంచి పేరు సంపాదించుకున్నారని ఈ విధంగానే యువత అంతా కూడా దేశ అభివృద్ధికి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని సందేశం ఇవ్వడం జరిగింది.ఇట్టికార్యక్రమంలో మస్జిద్ ఎమూస కమిటీ ప్రెసిడెంట్ మతీన్, ఖుద్దు నీ, మజీద్,జానీ,ఆర్బాట్,మొయినుద్దీన్,బురాన్,భాష,సయ్యుమ్,రహీం, కమల్, నవాల్, అయూబ్, ఎంఐఎం మండల పార్టీ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్, ఉప అధ్యక్షుడు జకీర్, కాలీమ్, అమెర్, ఇర్ఫాన్, సమీర్, మునీర్, మజ్జు, ముస్తాక్, మైనారిటీనాయకులు తదితరులు పాల్గొన్నారు.




రక్తదాన శిబిరంలో పాల్గొన్న పెబ్బేర్ ఎస్సై

## విశేష పూజలు అందుకుంటున్న గణనాథుడు

**ఆత్మకూర్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఆరవ వార్డులో వెలిసినటువంటి భారీ గణనాథుడు ప్రతినిత్యం విశేష పూజలు అందుకుంటున్నాడు పట్టణంలో పలు కాలనీలలో వినాయక చవితి సందర్భంగా గణనాథులను ప్రతిష్టింపజేసినప్పటికి ఆరో వార్డులో మాత్రం 18 అడుగుల వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటుచేసి కాలనీవాసులు ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఆరో వార్డు మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు నేతృత్వంలో వినాయకుడి విగ్రహాన్ని హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చి ప్రతి నిత్యం ఉదయం సాయంత్రం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూనే యువతను ఉత్సాహపరిచే విధంగా పలు కళారూప ప్రదర్శన నిర్వహిస్తున్నారు. పట్టణంలో ఇప్పటికే పలు కాలనీలలో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసినప్పటికి ఆరో వార్డులో మాత్రం 13 రోజుల తర్వాత నిమజ్జనం చేసేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్టుగా నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం రోజు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతున్నట్లుగా నిర్వాహకులు వెల్లడించారు.



ఆత్మకూరులోని ఆరో వార్డులో
ప్రతిష్టించినటువంటి భారీ వినాయకుడి విగ్రహం

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**వెల్దండ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన వేముల జంగమ్మ కుటుంబాన్ని గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు అల్లాజీగౌడ్, మండల అధ్యక్షులు మట్ట వెంకటయ్యగౌడ్‌లు పరామర్శించి గ్రామ, మండల శాఖ గౌడ సంఘం నుంచి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో శ్రీనివాస్‌గౌడ్, మదన్‌గౌడ్, విష్ణుగౌడ్, భరత్‌గౌడ్, బాలయ్య, వెంకటయ్య, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## కేఫ్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ నాయకుడు గడ్డం భీమస్వామి భూత్పూర్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ కేఫ్‌ను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం స్థానిక మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మొల్గర నర్సింహులు గౌడ్, గడ్డం రాములు, మొహ్మద్ సాధిక్, వడ్ల బ్రహ్మయ్య, గడ్డం యాదయ్య, గడ్డం ప్రేమ్‌కుమార్, సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, గడ్డం డీలర్ నర్సింహులు, మాల విఠల్‌దాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుచ్చివాహనంపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు

### - మన్యంకొండలో దక్షిణకట్ట వరకు ఘనంగా సేవ - అలంకరణలో శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి దర్శనం

**దేవరకద్ర, ఆగస్టు 15 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను దక్షిణకట్ట వరకు నిర్వహించారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూదేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు



అలంకరణలో శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారు

## కర్నూలుకు బస్సును ప్రారంభించిన మంత్రి జూపల్లి

**వీపనగండ్ల సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** రవాణా సౌకర్యం కోసం ప్రజలు ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎన్నోసార్లు వినతులు ఇచ్చి వేసారి పోయిన సందర్భంగా రవాణా సౌకర్యాన్ని పెంచుకోవడం కోసం గ్రామాలకు పల్లె వెలుగు బస్సులను రాష్ట్ర ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు కొల్లాపూర్ డిపో మేనేజర్ ఉమా శంకర్ గౌడ్ ఆదివారం నాడు నూతన బస్సును వీపనగండ్ల గోపాల్ దిన్నె మీదుగా కర్నూలుకు ప్రారంభించారు. కొల్లాపూర్ నుండి కొండూరు తూముకుంట వీపనగండ్ల గోపాల్‌దిన్నె మీదుగా పెబ్బేరుకు బస్సులు లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ వేసారి పోతున్నారు. ఈ సందర్భంగా ఇటీవల మంత్రి జూపల్లి కృష్ణరావు కు గోపాల్ దిన్నె గ్రామస్తులు మా గ్రామానికి బస్సు సౌకర్యం లేదని ఆయనను అడగగా దానికి ఆయన నూతనంగా బస్సులు కొల్లాపూర్ డిపోకు వచ్చిన తర్వాత మీ గ్రామం మీదుగా ఈ రూటులో బస్సు వేయడం జరుగుతుందని చెప్పారు. అందుకని బస్సును వేశారు. ప్రధానంగా మారుమూల గ్రామాలైనటువంటి కొండూరు వీపనగండ్ల మీదుగా పెబ్బేరుకు బస్సులు ఈ రూటులో లేవు అయితే దీని దృష్టిలో పెట్టుకుని గ్రామస్తులు అనేకసార్లు మంత్రి దృష్టికి తేవడం జరిగింది. అంతేకాకుండా గత రెండు నెలల కిందట కొల్లాపూర్ డిపో మేనేజరు ఉమా శంకర్ గౌడ్ డైటీ యువర్ ప్రోగ్రాం ఫోన్ ఇన్ ద్వారా ఈ రూట్లో బస్సు కావాలని ఆయనను కోరడం జరిగింది. దాని ప్రకారంగా బస్సును ఈ రూటులో నడిపారు. ఈ రోజు నుండి రెగ్యులర్‌గా ఈ రూట్లో అదే బస్సును నడపడం జరుగుతుందని డిపో మేనేజర్ ఉమా శంకర్ గౌడ్ తెలిపారు. దాంతో పాటు మిగతా రోడ్లలో కూడా వనపర్తి జిల్లా కేంద్రం నుండి బస్సులను నడపాలని రవాణా సౌకర్యం గ్రామీణ ప్రాంతాలకు పెరిగినప్పుడే ఆ గ్రామాలు బాగుపడతాయని ప్రజలు అడుగుతున్నారు.



## మాదిగ అమరవీరుల ఉద్యమ ఫలితమే ఎస్సీ వర్గీకరణ

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అమరచింత విజయ్

**అమరచింత సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ కోసం గత 30ఏళ్లుగామాదిగా అమరవీరుల ఉద్యమ ఫలితమే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ అమలుచేయాలని తీర్పు చేప్పడం గొప్ప విజయమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, అమరచింత విజయ్ అన్నారు. ఆదివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని బస్టాండులో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర దర్మం గెలిచిన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్గీకరణ సామాజిక న్యాయంకోసం సుప్రీంకోర్టు చారిత్రత్మక తీర్పు చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ఉద్యమ అభినందన సభ ఈనెల 24 మహబూబ్‌నగర్ అంబేద్కర్ కళాభవన్‌లో నిర్వహిస్తున్నామని ఈ సభకు మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కిన్నెర మహేందర్, అర్జున్, కుమార్, డిఎస్ చంద్రశేఖర్, కురుమన్న, గోపాల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



అమరచింత పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం
దగ్గర మాదిగ అమరవీరుల ఉద్యమ సభ కరపత్రం విడుదల

## ఘనంగా వినాయకుల నిమజ్జనం

### - భక్తిశ్రద్ధలతో వినాయకుల ఊరేగింపు - ఆకట్టుకొన్న వినాయక ప్రతిమలు

**దేవరకద్ర, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** దేవరకద్ర, కౌకుంట్ల మండలాల్లోని వివిధ గ్రామాలలో ఆదివారం గణనాథులు నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుల ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథులకు భక్తులు భక్తి శ్రద్దలతో వివిద పూజలు నిర్వహించారు. వినాయక ప్రతిమలు చూపరులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలోని విగ్నేష్వరుడి ఆలయంలో ఆర్యవేశ్యసంఘం అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు హరిశంకర్ శర్మ అధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో దేవస్థానం చేర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి, మహిళా సంఘం అధ్యక్షురాలు మంజుల రాణిలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. దేవరకద్రలోని తీగలపృకట్ట, కుర్వగేరి, రైల్వే స్టేషన్, తెల్లువాడ, ఆంజనేయస్వామి దేవస్థానం, కొత్త బస్టాండు, పోస్టాఫీస్ తదితర ప్రాంతాలలో వినాయకులను ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితర గ్రామపెద్దలు వినాయకుల మండ పాల వద్ద పూజలు నిర్వహించారు.



దేవరకద్ర వినాకుడికి పూజలు చేస్తున్న భక్తులు

## వినాయక మండపం దగ్గర నూతన ఎస్ఐకి సన్మానం

**వీపనగండ్ల సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో వినాయక మండపాల దగ్గర యువకులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాలైన వీపనగండ్ల కల్వరాళ్ల, సంగినేనిపల్లి, గోవర్ధనగిరి, పుల్గర్ జర్ల, తదితర గ్రామాలలో వీధి వీధినా వినాయక చవితిలను ఏర్పాటు చేసి పూజలు గత వారం రోజుల నుండి పెద్ద ఎత్తున యువకులు ఆ కాలనీవాసులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాల దగ్గర రాత్రి పూట భజనలు భక్తి పాటలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి వివిధ కళారూపాలను భక్తులు ప్రదర్శిస్తున్నారు. అంతేగాక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం యువతి యువకులు ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి పెడుతున్నారు. ఈ రకంగా వినాయక విగ్రహాల దగ్గర కార్యక్రమాలు నిర్వహించడం భక్తులను ఆకట్టుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉన్నదని అంటున్నారు. ఈ అన్నదాన కార్యక్రమం కల్వరాళ్ల గ్రామంలో వాల్మీకి విగ్రహ సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర నూతనంగా వీపనగండ్లకు వచ్చిన ఎస్సై కే రాణి పూజలు నిర్వహించారు. ఆమెతో పాటు టూరిజం శాఖ నాగర్‌కర్నూల్ జిల్లా అధికారి కల్వరాళ్ల నరసింహ కూడా పాల్గొన్నారు. మండల కేంద్రంలో యువకులు అన్నదాన కార్యక్రమం చేపట్టి భక్తులకు అన్నం వడ్డించారు. ఈ రకంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పెద్ద ఎత్తున భక్తితో వినాయక చవితిని నిర్వహించుకుంటున్నారు. అదేవిధంగా గత రెండు సంవత్సరాల నుండి వీపనగండ్ల బీసీ కాలనీ శ్రీ గణేష్ ఫ్రెండ్స్ యూత్‌కు ముంత మల్లయ్య యాదవ్ దాత వినాయక విగ్రహాన్ని డొనేట్ చేయడం జరిగిందని ఫ్రెండ్స్ యూత్ కార్యకర్తలు తులసీరామ్, సగనమోని భాను, సగనమోని శేఖర్, అల్లే రంజితు, బోయ డ్రైవర్ రాముడు, పెబ్బేటి హరీష్ తోపాటు ముంత శివుడు తెలిపారు.



శాలువా కప్పి ఎస్సై కే రాణి సన్మానిస్తున్న భక్తులు

## నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన నాయకులు

**పెబ్బేరు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపల్ పరిధిలో వి ఎస్ కే యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించి నటువంటి మహా గణపతి పూజాకార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ , పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పాకుల వెంకట్ రాములు యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు షకీల్ మూడో వార్డు ఇన్చార్జి సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివకుమార్, రాజారెడ్డి వి ఎస్ కే యూత్ సభ్యులు రాజశేఖర్, శ్రీకాంత్, మహేందర్, నరేష్ అచారి, సాయి కిరణ్ , రాంప్రసాద్, మహేష్, గణేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గణేష్ ప్రత్యేక పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

## మాజీ సర్పంచ్ యశోదమ్మ మృతి



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**ఉట్కూర్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామ మాజీ సర్పంచ్ యశోదమ్మ మాజీ ఎంపిటిసి శ్రీ కృష్ణార్జున రెడ్డి మాతృమూర్తి మరణించినందున మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భారత రాష్ట్ర సమితి నేతలు, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, నియోజకవర్గ నేత రాజుల ఆశిరెడ్డి తెలిపారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటిసిలు అశోక్‌గౌడ్, మాజీ జడ్పీటిసిలు అశోక్‌గౌడ్, మాజీ జడ్పీటిసి అరవింద్‌కుమార్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, తరుణ్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, ఇబ్బాత్, నరసింహులు నాయుడు తదితరులు ఉన్నారు.

## రికవరీ ఫోన్ బాధితులకు అందజేత

### శభాష్ అనిపించుకున్న పెబ్బేరు పోలీసులు

**పెబ్బేరు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన సుజాత గత మూడు నెలల క్రితం తన ఫోనును పోగొట్టుకుంటే సిఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించి ఫోన్ ను ట్రేస్ చేసి ఆమెకు ఫోన్ అప్పగించడం జరిగింది. పెబ్బేరు పోలీస్‌స్టేషన్ లో ఎంతోమంది ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు పెద్దమొత్తంలో తిరిగి రిటర్నివ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో పెబ్బేరు ఎస్ఐ సిహెచ్ హరి ప్రసాద్ రెడ్డి, కానిస్టేబుల్ రవి, బాధితురాలుకి ఫోన్ అప్పజెప్పడం జరిగింది.



బాధితురాలికి ఫోన్ అప్పజెప్తున్నా ఎస్సై

## షైనీ ప్రణీతకి ఘన సన్మానం



షైనీ ని అభినందిస్తున్న సంస్థ సభ్యులు

**కొత్తకోట సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణంలోని 14వ వార్డుకు చెందిన బి.నిక్సన్ చంద్రకళ దంపతుల కుమార్తె బొబ్బిలి షైనీ ఉన్నత చదువుల నిమిత్తం ఈనెల 20వ తేదీన లండన్ వెళ్తున్న సందర్భంగా జే.ఎస్.ఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో వారి ఇంటి దగ్గర షైనీ, అలాగే ఆమె తల్లిదండ్రులను అభినందిస్తూ అంబేద్కర్ చిత్రపటం అందించి శాలువాతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జే.ఎస్.ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు సతీష్ , రాజు, కర్ణ కుమార్, కాలనీ యువకులు సంపత్ కుమార్, రాజు, మంద ప్రశాంత్, నాగరాజు, శ్రీనివాసులు, రాజా , చలమయ్య, ప్రభాకర్, మేస్త్రి బాబు తదితరులు పాల్గొన్నారు.

## సహచర కుటుంబానికి ఫోటోగ్రాఫర్‌కు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ రాచూర్ నాగయ్య కుటుంబాన్ని కల్వకుర్తి డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు రంగినేని రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఫోటో ఆండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ తరుపున రూ.35,500ల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. మృతుడి కుటుంబ సభ్యులకు భవిష్యత్తులో కూడా అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, అనిల్‌గౌడ్, లట్టు, వాహెబ్, జలాల్, నందు, రియాజ్, పెద్ద నాగయ్య, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## రక్తదానం మహాదానం..

**నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి**

**బిజినేపల్లి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** నేటి కాలంలో రక్తదానం మహాదానంగా నిలుస్తుందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మిలాద్ ఉన్ నబీ పండగ సందర్భంగా ఆదివారం మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 30 మంది రక్తదానం చేశారు. ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానం మరొకరి జీవితానికి వెలుగును ప్రసాదిస్తున్నది. రక్తదాతలతో సమానం అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతో పాటు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న మరొకరికి ప్రాణదానం చేసిన వారవుతారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి పుప్పాల శ్రీనివాస్‌గౌడ్, గోవిందు, నాగరాజు, గలీబ్, ఖదీర్, ఖాజా, నిజాం, మైనుఅజీజ్, వాజిద్, ముజ్జు కిజర్ జహంగీర్ పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** పట్టణంలోని గుట్టమీది దోబీ వాడలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం దగ్గర ఆదివారం ముదిరాజ్ సంఘం నాయకులు కొనంగేరి హన్మంతు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్ నాగరాజుతో పాటు ఆ సంఘం నాయకులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో పాడి పంటలతో, పిల్ల పాపలతో దేశం అన్ని విధాల సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు శంకర్‌రాములు, అప్పేపల్లి రాము చక్రధర్, లక్ష్మి, సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ బోయ రమేష్, మహిళలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ గణేష్ భక్త బృందానికి
## వెండి గణేష్ ప్రతిమలు బహుకరణ

**కల్వకుర్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని 12వ వార్డు విద్యానగర్ కాలనీలో శివాజీ గణేష్ భక్తబృందం ఆధ్వర్యంలో మట్టి గణపతిని ప్రతిష్టించినందుకు గాను మానవత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివాజీ గణేష్ భక్త బృందానికి వెండి గణేష్ ప్రతిమను బహుకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమ్య, శరత్‌లు మాట్లాడుతూ మట్టి గణపతులను పూజించడం వల్ల పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసిన వారమవుతారన్నారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించాలనే ఉద్దేశ్యంతోనే వెండి ప్రతిమలను పంపిణీ చేసినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, అప్పాయిపల్లి శ్రీనివాసులు, రాఘవేందర్‌రెడ్డి, జగన్, వెంకటయ్య, వంశీ, భక్తులు తదితరులు ఉన్నారు.



వెండి ప్రతిమలను బహుకరిస్తున్న దృశ్యం

## తాగునీటి సమస్య తీర్చాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

**జిల్లాఘణపురం సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కమాలుద్దీన్ పూర్ గ్రామంలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని కొత్తగా బోర్ వేయించి తాగునీటి సమస్య తీర్చాలని ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఆదివారం గ్రామానికి చెందిన నాయకులు బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గ్రామానికి సమీపంలో ఉన్న నాగసముద్రం చెరువులో త్రాగునీటి సరఫరా పైపులైను పగిలిపోయిందని దీంతో గత కొన్ని రోజుల నుండి గ్రామంలో త్రాగునీటి కి ప్రజలు తీవ్ర సమస్య ఎదుర్కొంటున్నారని వెంటనే బోర్ వేయించి త్రాగునీటి సమస్య తీర్చాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసినట్లు వాళ్ళు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కి వినతి పత్రం అందజేస్తున్న కమాలుద్దీన్ పూర్ గ్రామ ప్రజలు

## ఘనంగా గణేష్ నిమజ్జనం..

**భూత్పూర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో పలుచోట్ల ప్రతిష్టించిన గణేష్‌లను తొమ్మిదో రోజు ఆదివారం నిర్వహకులు ఘనంగా నిమజ్జనం చేశారు. పట్టణంలోని బీసీ కాలనీలో ఠాగూర్ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు ప్రతిష్టించిన బుజ్జి గణపయ్య, సాహితీ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ప్రతిష్టించుకున్న గణేష్‌ను, బీసీ కాలినీలోనే కాలనీవాసులు ప్రతిష్టించిన వినాయకుడు, శివాలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ వినాయకుడు, ఎస్సీ కాలనీ ఇందిరానగర్‌లో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలను నిర్వహకులు, స్థానికులు, కాలనీవాసులు పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహిస్తూ నిమజ్జనం చేశారు. కొన్ని వినాయకులను దగ్గర్లోని కథాల్‌ఖాన్ చెర్వులో, కొన్ని వినాయకుల్ని నర్సింగాపూర్ వద్ద ఉన్న కత్వలోను, మరికొన్ని విగ్రహాలను బీచుపల్లి కృష్ణానదికి, మరికొన్ని వినాయకుల్ని శ్రీశైలానికి నిమజ్జనానికి తరలించారు.



వినాయకుని నిమజ్జనానికి తరలిస్తున్న ఠాగూర్ స్కూల్ కరస్పాండెంట్, విద్యార్థులు

## రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్
## యార్డు చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు ఘన సన్మానం

**అయిజ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** పట్టణంలోని రైతు సంఘం కార్యాలయం ఆవరణలో ఆదివారం అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డప్ప వైస్ చైర్మన్ కుమార్‌లతో పాటు డైరెక్టర్లు రైతు సంఘం నాయకులు ,రైతుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప మాట్లాడుతూ మండలంలోని ఏఐసీసీ సెక్రటరీ చత్తీస్‌ఘడ్ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో తాము అలంపూర్ నియోజకవర్గంలో మార్కెట్ యార్డు సబ్బు యార్డుల ఆధ్వర్యంలో రైతులకు కావలసిన సౌకర్యాలతో పాటు అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తమ కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతులకు రావాల్సిన ప్రయోజనాలు ఏవైనా ఉన్న వాటన్నిటిని నెరవేర్చేందుకు తాను కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు మేకల నాగిరెడ్డి ,ఆర్ శ్రీధర్ పట్టణ అధ్యక్షుడు మధు కుమార్ ,మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్ ,మాజీ ఎంపిటిసి జయన్న, కొరంబల్లి నర్సింలు, రైతు నాయకులు పాల్గొన్నారు.



## నేడు నూతన మార్కెట్
## కమిటి ప్రమాణ స్వీకారోత్సవం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** నారాయణపేట నూతన మార్కెట్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం ఉంటుంది. మార్కెట్ కమిటి చైర్మన్ రాంపురం శివారెడ్డి, వైస్ చైర్మన్‌గా నారాయణపేట కొనంగేరి హన్మంతు నియమితులయ్యారు. కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

### ప్రకృతి వనరులను పరిరక్షించేందుకు
# ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

### సదస్సులో అభిప్రాయాలు వ్యక్తం,చేసిన పుర ప్రముఖులు

**గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా పరిధి. లో నిముఖ్యంగా జిల్లా కేంద్రంలో ఉన్న ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పుర ప్రముఖులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆదివారం ఉద యం గద్వాల పట్టణ పిజేపి క్యాంప్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఫంక్షన్ హాల్‌లో రామలింగేశ్వర కాంబ్లె అధ్యక్షతన జరిగిన సమావేశంలో హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాది, కొండా రెడ్డి, రవీందర్ రెడ్డి, మోహన్ రావు, అచ్చన్నగౌడ్, మధుసూదన్ బాబూ, నాగర్ దొడ్డి వెంకట్ రాములు, రిటైర్డ్ ఎస్పీ నర్సింములు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు. కళ్యాణమండపం నందు జరిగిన సమావేశానికి పట్టణ ప్రముఖులు, విద్యావంతులు, రిటైర్డ్ ఉద్యోగులు చాలా మంది వచ్చి తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. గద్వాలలోని ప్రజా ఆస్తులు , ప్రభుత్వ పార్కు స్థలాలు, బహిరంగ స్థలాలు, ఆట స్థలాలు మొదల గునవి అన్యాక్రాంతం అవుతున్నాయని, వీటిని సంరక్షణ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఆ విషయం పై పాల్గొన్న వక్తలందరు లోతుగా తమ అభిప్రాయాలను తెలిపారు. లోతుగా చర్చించారు. తద్వారా తగు నిర్ణయం తీసుకుని ఆయా చట్టబద్ధ సంస్థలకు ప్రాతినిత్యం చేస్తూ ముందుకుపోదామని ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేగాక అవసరమయితే కోర్టు దృష్టికి తీసుకుపోదాం అని చర్చించారు. విలువైన సలహా, సూచనలతో ప్రజా ఆస్తుల పరిరక్షణకు కృషి చేద్దాం అని రవీందర్ రెడ్డి, కాంబ్లె ,మోహన్ రావు, మధుసూదన్ బాబూ, రిటైర్డ్ ఎస్పీ నర్సింములు అన్నారు. కార్యనిర్వాహకులు రామలింగేశ్వర కామ్లే ,జి రవీందర్ రెడ్డి, నాగర్ దొడి వెంకట్రాములు, రవి శంకర్ లెక్చరర్, రమేష్, ఇంజినీర్, కొండారెడ్డి, షఫీవుల్లా న్యాయవాదులు, రామకృష్ణ, వెంకటరెడ్డి, వెంకటేష్, వీరా రెడ్డి, బసవేశ్వర్, మనుమంతు విశ్రాంత ఉద్యోగి, కోట నర్సింహులు రైల్వే ఉద్యోగి ,మాద్యం రామకృష్ణ, కృష్ణ ,అచ్చన్నగౌడ్, శశిధర్ రెడ్డి, పూడూర్ చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు. ప్రకృతి వనరుల పరిరక్షణ సమితి కన్వీనర్ గా రామలింగేశ్వర కాంబ్లె, కో కన్వీనర్ గా రవీందర్ రెడ్డి, అక్బర్ బాషాలను ఎన్నుకున్నారు.



హాజరైన పట్టణ ప్రముఖులు, విద్యావంతులు, రిటైర్డ్ ఉద్యోగులు



సమావేశంలో హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు

## ఇంజనీర్ విద్యకు బంగారు భవిష్యత్తు

**- జేఈఎస్ ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి - స్విట్స్‌లో ఘనంగా 57 ఇంజనీర్స్‌డే వేడుకలు**

**దేవరకద్ర, సెప్టెంబరు15 ప్రభాతవార్త:**ఇంజనీర్ విద్యకు బంగారు భవిష్యత్తు ఉంటుందదని స్విట్స్ ఇంజనీరింగ్ కళాశాల జయంతి ఎడ్యుకేషన్ సొసైటీ(జీఈఎస్) ఉపాధ్యక్షుడు కే లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం చౌదర్‌పల్లి స్విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163వ జయంతిని పురస్కరించుకొని 57వ ఇంజనీర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని సెమినార్ హాల్‌లో ర్పాటుచేసిన సమావేశంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలువేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జేఈఎస్ ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి ప్రసంగించారు. ఇంజనీర్లు దేశానికి నిస్వార్ధంగా దేశాభివద్దికి పాటుదాలన్నారు. క్రమశిక్షణతో విధ్యనభ్యసించి చదువుకొన్న కళాశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు ప్రతిష్ఠలు తెచ్చిపెట్టాలన్నారు. లక్ష్యంతో ముందుకు వెళ్తే తప్పక విజయం సాదిస్తారన్నారు. కార్యదర్శి బి.శ్రీనివాస్‌రెడ్డి ప్రసంగిస్తూ ఇంజనీర్స్ యొక్క పాత్ర సమాజంలో ఎంతో ముఖ్యమన్నారు. ఇంజనీర్స్ ఏ పనిచేసిన అదిచాలా నాణ్యవంతంగా ఉంటుందన్నారు. అలాగే అది ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. విశ్వేశ్వరయ్య జీవితం విద్యార్థులకు ఒక మార్గదర్శకమన్నారు.

**విద్యార్థులకు బహుమతులు అందజేత..** ఇంజనీర్స్‌డే సందర్భంగా స్విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరచిన విధ్యార్థులకు బహుమతులను అందజేశారు. అలాగే వచ్చిన ఆహుతులకు కళాశాల తరుపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జయంతి ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్త కార్యదర్శి క్రిష్ణయ్య, ప్రిన్స్‌పాల్ పి.సుధాకర్, కన్వీన బి.తేజవర్ధన్‌లతో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

## లారీ యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-కల్వకుర్తి లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బృంగి ఆనంద్‌కుమార్**

**కల్వకుర్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**లారీ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కల్వకుర్తి లారీ ఓనర్స్ అసోసియేసన్ గౌరవ అధ్యక్షులు బృంగి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి లారీ ఓనర్స్ నూతన కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బృంగి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ సరుకుల రవాణా చేయడంలో లారీలు కీలకంగా ఉన్నాయని, పెరిగిన డిజీల్, ఇతర ధరలకు అనుగుణంగా లారీ బాడుగ రావడం లేదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక కర్షక పక్షపాతిగా వ్యవహరిస్తుందన్నారు. అనంతరం కల్వకుర్తి లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బృంగి ఆనంద్‌కుమార్, ముఖ్య సలహదారులుగా షాన్‌వాజ్‌ఖాన్, సలహదారులుగా ఎస్.కే.ఏజాస్, న్యాయ సలహదారులుగా జమీల్ అహ్మెద్, అధ్యక్షులుగా నయీం, ఉపాధ్యక్షులుగా కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా షబ్బీర్ అలీ, కార్యదర్శిగా వెంకటయ్య, ఉప కార్యదర్శిగా మక్బూల్, కోశాధికారిగా దేవిడ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల శ్రీకాంత్, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కల్వకుర్తి లారీ ఓనర్స్ అసోసియేసన్ గౌరవ అధ్యక్షులు బృంగి ఆనంద్‌కుమార్

### భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు స్కీములను
## ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలని ప్రతిపాదన విరమించుకోవాలి

**ఉట్కూర్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** ఉట్కూర్ మండలం పెద్దపొర్ల గ్రామంలో సంతకాల సేకరణ చేపట్టారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఓ ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే విషయాన్ని నిరసిస్తూ తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.కిరణ్, జిల్లా సహాయ కార్యదర్శి కనకరాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం సమాజ మరణం శాశ్వత పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించే ప్రభుత్వం తనబాధ్యతను తప్పించుకోవాలని వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటి నియమించి నిధులను దారి మళ్లించకుండా కార్మిక సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని ఇన్సూరెన్స్ కంపెనీలను ఇవ్వకుండా ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు ద్వారా అందించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చిన్నబాలు, తిప్పయ్య, బాబు, కథలప్ప, గడ్డం కురుమయ్య, కోళ్ల నాగేష్, రాఖి, కావలి బాలప్ప తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి

## వినాయక భక్తి సేవలో ప్రముఖ వ్యాపారవేత్త మహంకాళి శ్రీనివాసులు

**అమరచింత సెప్టెంబర్ 15 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ కేంద్రంలో గత తొమ్మిది రోజులుగా కొలువుదీరిన శ్రీ గణనాథులు ప్రజలచే నిత్యం భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథుల ఆదివారం నిమజ్జనం సందర్భంగా అమరచింత పట్టణానికి చెందిన ప్రముఖ గద్వాల్ చేనేత వస్త్రాల వ్యాపారవేత్త మహంకాళి శ్రీనివాసులు పట్టణంలో అలంకరించిన 24 మండపాలలో 12 వినాయకుల మండపాల దగ్గర అన్నదానం నిర్వహించారు. అలాగే 24 వినాయక విగ్రహాలకు లడ్డు ప్రసాదంతో పాటు వినాయక చిత్రపటాలను నిర్వాహకులకు అందజేశారు. అనంతరం మహంకాళి శ్రీనివాసులు మాట్లాడుతూ, వినాయక చవితి సందర్భంగా తొమ్మిఇది రోజులుగా భక్తి శ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథులకు సేవ చేయడం పూర్వజన్మలో చేసుకున్న పుణ్యమని ఆయన అన్నారు. అనంతరం వినాయక మండపాల నిర్వాహకులు ప్రముఖ గద్వాల్ చేనేత వస్త్రాల వ్యాపారవేత్త మహంకాళి శ్రీనివాసులను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు వినాయక నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



అమరచింత పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త మహంకాళి శ్రీనివాసులు సన్మానిస్తున్న వినాయక మండపాల నిర్వాహకులు




నిరసన తెలుపుతున్న ఐఎఫ్‌టియు నాయకులు

## ముమ్మాటికి తెలంగాణ విద్రోహ దినమే

**మక్తల్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** సెప్టెంబర్ 17 ముమ్మాటికి తెలంగాణకు విద్రోహ దినమేనని విమోచన దినోత్సవం ఎట్టి పరిస్థితుల్లోనూ కాదని సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు సలీం, కిరణ్ అన్నారు. సెప్టెంబర్ 17ను విద్రోహ దినంగా పాటించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు ఎజిభట్టో, నాయకులు మహిమూద్, రాజు, ఆంజనేయులు, పంచదేవ్‌పాడు రాజు, వెంకటేష్, మల్లేష్, మారెప్ప, లోకేష్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వేలంలో గణేష్ లడ్డు రూ.లక్ష 20 వేలు



లడ్డూను ఎత్తుకొని వస్తున్న మాజీ ఎంపిటిసి ఆంజనేయులు

**దేవరకద్ర, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** గణేష్ ఉత్సవాల సందర్భంగా లంబోధరుడి చేతిలో ఉండే లడ్డు నవరాత్రులు ఘనంగా పూజలు అందుకుంటుంది. అలాంటి లడ్డును వేలంలో దక్కించుకున్న వారి కుటుంబంలో సిరి సంపదలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలు చేకూరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా కౌకుంట్ల మండలంలోని నేతాజీనగర్ గణేష్ నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం వేయగా రూ. 1,20,000లకు పాడి కౌకుంట్ల మండలానికి చెందిన మాజీ ఎంపిటిసి ఆంజనేయులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ కమిటి సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు చిన్నారులు ,తదిరులు పాల్గొన్నారు.

## గణనాథుని పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



గణనాథుల పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**కృష్ణ, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** కృష్ణ మండలం గుడెబలూరు గ్రామ పంచాయతీ చెక్‌పోస్టు మారుతినగర్‌లో ప్రతిష్టించిన మహా గణపతి ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజజుల ఆశిరెడ్డి, నర్వ మాజీ ఎంపిపి జయరాములుశెట్టి, నాయకులు ఈశ్వర్‌యాదవ్, తిమ్మప్ప, వెంకటేష్, మారుతినగర్ వినాయక చవితి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ప్రణీల్ చందర్ ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

**జడ్చర్ల, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** జడ్చర్ల మండలంలోని నసురుల్లాబాద్ గ్రామ పంచాయతీకి చెందిన నర్సమ్మగౌడ్ (70) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్ అంత్యక్రియలకు ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో లింగంగౌడ్, శంకరయ్యగౌడ్, రాఘవేందర్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, రామన్‌గౌడ్, అరుణ్, అశోక్‌సాగర్, ప్రజిత్, మహేష్, చంద్రకాంత్, తేజసాగర్, నాగయ్య, యాదయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పందిని ఢీకొని వ్యక్తి మృతి

**కృష్ణ, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** కృష్ణా మండలం హిందూపూర్ శివారులో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి పంది అడ్డుగా రావడంతో తప్పించబోయి కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళ్తే సాంబన్న తండ్రి దేవేంద్రప్ప (45) ప్రభుత్వ ఉద్యోగి కృష్ణ గ్రామవాసి. గుడెబల్లూరులోని టైరోడ్డు నుండి తన గ్రామానికి వెళ్తుండగా అర్థరాత్రి 12గం.లకు ఈ దారుణం చోటు చేసుకున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అప్పగించినట్లు ఎఎస్సై సురెందర్ తెలిపారు.

## మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్‌గా శ్రీధర్ బాధ్యతలు



**వెల్దండ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయ బృందం బదిలీ అయ్యారు. కందుకూరులోని మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీధర్ బదిలీపై వెల్దండ మండల మోడల్ పాఠశాలలో శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించి మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రిన్సిపాల్‌తో పాటు మరి కొంత మంది ఉపాధ్యాయులు బదిలీపై వెల్దండ మండల మోడల్ పాఠశాలలో బాధ్యతలు చేపట్టారు.

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి ప్రముఖుల పరామర్శ



లక్ష్మారెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి,నోమల భగత్,గొంగడి సునిత,గాదరి కిషోర్

**జడ్చర్ల,సెప్టెంబర్ 15, ప్రభాతవార్త :** మాజీ మంత్రి సీ లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి అనారోగ్యం కారణంగా గత సోమవారం రాత్రి తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో వారి స్వగ్రామం నాగర్‌కర్నూల్ జిల్లా ఆవంచలో అంత్యక్రియలు నిర్వహించగా ఆదివారం వరకు ప్రతి రోజు వందలాదిగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంఘాల నాయకులు, అధికారులు, వారి శ్రేయోభిలాషులు లక్ష్మారెడ్డిని కలుస్తూ పరామర్శిస్తున్నారు. ఆదివారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, జడ్చర్ల ఏఎంసీ మాజీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీశంకర్‌నాయక్,మాజీ జెడ్పీటీసీ జయప్రద, బీఆర్ఎస్ నాయకులు చాంద్‌ఖాన్ దంపతులు, సలోమి తదితరులు శ్వేతారెడ్డి చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మారెడ్డిని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నంద్యాల జాతీయ రహదారి పనులను పరిశీలన

### మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ సమీపంలో చేపడుతున్న హైదరాబాద్ టూ నంద్యాల జాతీయ రహదారి బ్రిడ్జి నిర్మాణ పనులను మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు నాణ్యతగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదే విధంగా పట్టణంలోని పలు గణేష్ మండపాలను సందర్శించి ఆచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఉత్సవ కమిటీ సభ్యులు తల్లోజు ఆచారిని శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలను అందించారు. ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆచారి కోరారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు రాంభూపాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రాఘవేందర్‌గౌడ్, చందు, కృష్ణగౌడ్, అభిలాష్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీధర్, బాబి, రవి, రాథోడ్, ప్రశాంత్ ఉన్నారు.

## వైభవంగా స్వామివారికి పల్లకిసేవ



స్వామివారి పల్లకిసేవ నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 15 ప్రభాతవార్త:**పట్టణంలోని సరాఫ్ బజార్ బసవేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో స్వామి వారి పల్లకిసేవ కార్యక్రమాన్ని రంగ రంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి పూలాభిషే కము, రుద్రాభిషేకము, అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా పల్లకి సేవా కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. ఊరేగింపు ఆలయం నుండి బయలుదేరి సుభాష్‌రోడ్ గాంధీ నగర్‌లో వెలసిన లింగయ్యస్వామి గుడికి చేరుకున్నారు. ఆలయాన్ని చేరుకుని భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. పల్లకిసేవ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బస్సయ్యస్వామి, మడపతి మంజునాథ స్వామి, సమాజసభ్యులు బాల్‌లింగం, మంగళగిరి సంగు, ఆనంద్, పగిడిమర్రి శివకుమార్, వినోద్, జాజపూర్ రవి, ఆకుల రాజేష్‌కుమార్, గుండప్ప, శంకర్, కన్నశివు, మహిళలు, వీరశైవ సమాజ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**తెలంగాణ ఉద్యమ నాయకులు, తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం హైదరాబాద్‌లోని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును తన నివాసంలో మర్రి జనార్ధన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా భవిష్యత్తు కార్యచరణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించినట్లు మాజీ ఎమ్మెల్యే మర్రి తెలిపారు.

## వినాయకుడికి పూజలు నిర్వహించిన ఎంపి డికె అరుణ



పూజలు నిర్వహించిన ఎంపి డికె అరుణ

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని తిరుమలగుట్ట వెంకటేశ్వరస్వామి దేవాలయం దగ్గర కొలువు దీరిన వినాయకుని వద్ద ఆదివారం పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పడాకుల శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, పట్టణ ఉత్సవ కమిటి అధ్యక్షులు డా.రాంబాబు, విశ్వహిందూ పరిషత్ నాయకులు నీల్గిరి కాంబ్లే సిరిగిరి, పీఠస్వామి, శివానందస్వామి, పట్టణ బజరంగ్‌దళ్ అధ్యక్షులు శ్రవణ్,వార్డుకౌన్సిలర్ విజయలక్ష్మి,కథలప్ప, మాజీ కౌన్సిలర్ గోపాల్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ అప్పేపల్లి, రాము, ఆలయ నిర్వాహకులు ఆకుల వెంకటప్ప, మురళీకృష్ణ పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## వినాయక నిమజ్జన శోభాయాత్రలు ..



**చిన్నచింతకుంట,సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శ్రీ వినాయక నిమజ్జన శోభాయాత్రలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థాన కమిటి, గోల్డెన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలరాముని రూపంలో గణనాథుడు 10వ వార్డులోని వాల్మీకి నగర్ కాలనీ, కేశవ్‌నగర్ కాలనీలోని గణనాథుడితో పాటు ఆయా కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథులతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు తొమ్మిది రోజుల పాటు పూజలందుకొని ఆదివారం నిమజ్జనానికి తరలినారు. వినాయక శోభాయాత్రలో చిన్నారులు బొడ్డెమ్మలు, యువకుల నృత్యాలు ఎంతగానో అలరించాయి. ట్రాక్టర్లపై గణనాథులను ఉంచి డిజె సౌండ్స్ పాటల అనుగుణంగా యువకుల నృత్యాలు ఎంతగానో అలరించాయి. వినాయక శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులతో పాటు పోలీసులు పర్యవేక్షించారు. వినాయక నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా ముగిశాయి.

# సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం

### అంటరానివారుగా వేల సంవత్సరాలుగా వివక్షత

### రిజర్వేషన్ల ఉద్దేశం నెరవేరక ముందే, కోతలా

### భారీగా నష్టపోనున్న దేశవ్యాప్త మాదిగలు

### కొల్లాపూర్ వర్గీకరణ వ్యతిరేక సంఘం



సమావేశంలో మాట్లాడుతున్న వర్గీకరణ వ్యతిరేక సంఘం నాయకులు

**కొల్లాపూర్,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** దేశంలో ఎస్సీ, ఎస్టీలకు క్రిమిలేయర్ విధానాన్ని వర్తింపజేయాలని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని, రాజ్యాంగానికి లోబడి తీర్పు ఇవ్వలేదని ఇది ముమ్మాటికి యావత్ దేశంలో దళిత వర్గాలకు నష్టం చేకూర్చే తీర్పని ఎబిసిడి వర్గీకరణ వ్యతిరేక సంఘం, ఉద్యోగ సంఘం నాయకులు మద్దెల రాందాస్, కలమంద చెన్నయ్య, గడ్డం కృష్ణయ్య, అవుట చెన్నయ్యలు అన్నారు. ఆదివారం చిన్నంబావి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వర్గీకరణ వ్యతిరేక సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పని చేస్తుందని దేశంలో కోట్లాది మంది దళితుల ప్రయోజనమే లక్ష్యంగా పని చేస్తున్నామని వారు అన్నారు. ఆగస్టు ఒకటి నాడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో క్రిమిలేయర్ విధానాన్ని అమలు పరచాలని సూచించడం రాజ్యాంగ విరుద్ధమని దేశంలో అత్యధిక సంఖ్యలో ఉన్న చమార్, మహర్ (మాదిగ, మాల) కులమే నష్టపోయే అవకాశం ఉందని వారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో గత 30 సంవత్సరాలుగా జరుగుతున్న వర్గీకరణ అనుకూల వ్యతిరేక వర్గాల పోరాటం నేడు దేశంలోని దళితులను చీల్చే అవకాశం ఉందని, ఒకటి రెండు రాష్ట్రాల ప్రయోజనం దేశంలోని అత్యధిక జనాభా ఉన్న మాదిగలకు నష్టం చేకూరుస్తుందని ఇది గుర్తించిన చమార్ (మాదిగ) కులస్తులైన బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి వ్యతిరేకించారని వారన్నారు. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో అత్యధిక సంఖ్యలో దళిత మేధావులు సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ భారీ మీటింగ్ ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న దళిత కులగణన చేపట్టి వారివారి జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇటీవల రాష్ట్రంలో వర్గీకరణ అంశంపై కేబినెట్ ఏర్పాటు చేసిన కమిటీ రాజకీయ దురుద్దేశంతో ఏర్పాటు చేసిందని జ్యుడిషియల్ కమిటి ఏర్పాటు చేసి నిష్పక్షపాతంగా కులగణన, విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ,సామాజిక స్థితిగతులను అధ్యయనం చేసిన తరువాతనే సుప్రీంకోర్టు సూచించిన తీర్పు గురించి ఆలోచించాలని వారు అన్నారు. దేశంలో బహుజనుల లక్ష్యం రాజ్యాధికారం కాగా ఆ ఆలోచన రాకుండా దళితుల్లో చీలికలు తీసుకొస్తూ ఎబిసిడి, క్రిమిలేయర్ లాంటి అంశాలతో బడుగు బలహీనవర్గాలను విభజించి పాలిస్తున్నారని ఇది ముమ్మాటికి రాజ్యాంగ విరుద్ధమని వారన్నారు. వచ్చేనెల అక్టోబర్‌లో జరిగే ఛలో మహబూబ్‌నగర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలిపించారు. అనంతరం కొప్పునూరు గ్రామానికి చెందిన దళిత నేత తలారి సంజీవులు చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించి మౌనం పాటించారు. కార్యక్రమంలో నాయకులు మధ్యాల రాందాస్, కలమంద చెన్నయ్య, అవుట చెన్నయ్య, శేఖర్, మారేడు కురుమయ్య, గడ్డం కృష్ణయ్య, బూర్గుల మునిస్వామి, మొట్ట ఈశ్వర్, రామదాస్, లెంకపల్లి స్వాములయ్య, గోవుల వెంకటస్వామి, గోవుల చంద్రయ్య, అన్నల్దస్ రాజు, గోవుల రాజు, పెరుమాళ్ల వెంకటేష్, తలారి విష్ణు, తలలారి సాంబశివుడు, గడ్డం మద్దిలేటి, తలారి వెంకటేశ్వర్లు, పెరుమాళ్ల శ్రీనివాస్, బక్కి కిరణ్, బక్కి వెంకటస్వామి, బూర్గుల వెంకటస్వామి, మద్దిలేటి, నరహరి, లక్ష్మినారాయణ, ఉదయ్, గడ్డం బిసి, బాలస్వామి, కేశవులు, చెన్నయ్య, విష్ణు, రమేష్, వెంకటేష్, వెంకటస్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డిజేలకు అనుమతి లేదు:ఎస్‌పి జానకీ



మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనాన్ని జరుపుకోవాలని జిల్లా వాసులందరికి ఎస్పీ డి.జానకి ఆదేశాలు జారీ చేశారు. గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీలకు, కమిటి సభ్యులకు, ప్రజలు గణేష్ నిమజ్జనం దృష్ట్యా శోభాయాత్ర నిర్వహించేవారు ఈ క్రింది సూచనలు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. శోభాయాత్రలో డిజె సౌండ్ బాక్సులను ఉపయోగించరాదు. ఇలా ఉపయోగించిన సౌండ్ బాక్సులను సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని, శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు, కమిటి సభ్యులు బాధ్యత వహించాలి. విద్యుత్ తీగలను, వచ్చే, పోయే వాహనాలను గమనించుకుంటూ యాత్రను నిర్వహించాలి. శోభాయాత్రలో బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేధము, ఈ విషయాన్ని ఉల్లంఘించిన మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను గాని ఆ పాటల్ని గాని ప్రదర్శించరాదని, శోభాయాత్రలో బాణాసంచా కాల్చడం పూర్తిగా నిషేధమని, ఈ విషయాన్ని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిమజ్జనం సమయంలో నీటివద్ద తగు జాగ్రత్తలు పాటించాలని, నీటి వద్దకు చిన్న పిల్లలను రానీయకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జన కార్యక్రమం చేయాలన్నారు. రెచ్చగొట్టే నినాదాలు చేయడం, మత స్థలాల దగ్గరకు ఊరేగింపులను ఆపడం వంటివి చేయరాదన్నారు. కన్నుల పండువగా జరిగే గణేష్ నిమజ్జన యాత్రను ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఎవరు కూడా ఇతర భక్తులకు కానీ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించరాదన్నారు. నిమజ్జన రూట్లలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీస్ సిబ్బందికి అందరూ సహకరించాలన్నారు. ప్రధానంగా గణేష్ నిమజ్జనం రూట్లో సిసి కెమెరాల ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కెమెరాలు పూర్తిగా పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయడం జరిగిందని ఈ సిసి టివిలు 24/7 ప్రకారంగా పూర్తిగా సిబ్బంది పర్యవేక్షణలో ఉంటాయని, నిమజ్జన సమయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినా జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 8712658360కి గాని 100 కి గాని సంప్రదించాలని తెలిపారు. నిమజ్జనం రోజు ఆయా రూట్లలో విద్యుత్‌శాఖ, ఆర్అండ్‌బి శాఖలు, ఇతర అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనోత్సవం సాఫీగా సాగేలా భద్రతాపరమైన పూర్తి ఏర్పాట్లు, బందోబస్తు చర్యలు చేపట్టామని ఎస్పీ జానకి ధరావత్ తెలిపారు.

## రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ పొందిన విద్యార్థికి సన్మానం



విద్యార్థినిని సన్మానిస్తున్న బిసి నాయకులు

**మహ్మదాబాద్,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర స్థాయిలో అగ్రిసెట్టు ప్రవేశ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉత్తీర్ణుడైన మండల పరిధిలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన పెంటయ్య, యాదవ్ సరోజ దంపతుల ద్వితీయ కుమారుడు డి.వేణును జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మారుమూల ప్రాంతం నుంచి రాష్ట్రస్థాయి ప్రవేశ పరీక్షలు ప్రథమ స్థానంలో ఉత్తీర్ణుడు కావడం పట్ల ఇక్కడి ప్రజలు, విద్యార్థులు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం దేశాయిపల్లి గ్రామం నంచర్లగేటులో జరిగిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బిసి కార్యదర్శి వెంకటయ్య యాదవ్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉండే వేణు రాష్ట్రస్థాయిలో ప్రథమ శ్రేణిలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించినందుకు మన ఉమ్మడి పాలమూరు జిల్లాకే గర్వకారణం అన్నారు. రాష్ట్రంలో 92 మార్కులతో మొదటి స్థానంలో ఉత్తీర్ణులు కావడం సంతోషించాల్సిన విషయమని అన్నారు. ఇలాంటి విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భవిష్యత్తులో మంచిఉద్యోగం సాధించి మన ప్రాంతాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఉపాధ్యక్షులు మన్నె బస్వరాజ్‌యాదవ్, మహ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కెఎం నారాయణ, మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మధుమోహన్ పాల్గొన్నారు.

## కరకట్టను నాణ్యతగా నిర్మించాలి




యూటీ వద్ద కరకట్టను పరిశీలిస్తున్న రైతులు

**బిజినపల్లి,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** లట్టుపల్లి శివవారులోని ఘనపూర్ బ్రాంచ్ కెనాల్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోవడంతో నిర్మిస్తున్న కరకట్టను నాణ్యతగా నిర్మించాలని బాధిత రైతులు కోరారు. భారీ వర్షాలకు యూటీ సమీపంలో కరకట్ట దిగిపోయి పక్కనే ఉన్న పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయని వాపోయారు. రైతు నర్వ సంతోష్‌రెడ్డి పంట పొలంలో ఇసుక మేటలు కొట్టి వరిపంట పొలం పూర్తిగా దెబ్బతిని పోయిందని ఆవేదన వెలిబుచ్చారు. ఇటీవల కాలంలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి కరకట్టను సందర్శించి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించినట్లు వివరించారు. సంబంధిత కాంట్రాక్టర్ ఒక సైడ్ మాత్రమే కరకట్టను సరిచేసి మరోపక్క అంతంత మాత్రంగా కట్టను సరిచేసే ప్రయత్నం చేస్తున్నారని వెంటనే పూర్తిస్థాయిలో కరకట్టను నాణ్యతగా నిర్మించాలని బాధిత రైతులు అధికారులను కోరారు. వరదల్లో నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు. కరకట్టను సందర్శించిన వారిలో రైతులు గోవింద్‌నాయక్, చంద్రగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, పూల్యానాయక్ ఉన్నారు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు..





**ఇటిక్యాల సెప్టెంబర్ 15 ప్రభాత వార్త:** అల్లంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం రాష్ట్ర అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదనా చారి అలాగే రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ రాణి కుము దినిదేవి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఇసుక అక్రమ తరలింపుకు

# అడ్డుకట్ట లేదా..?

### రాజాపూర్ రైతుల ఆగ్రహం



ఇసుకను తోడుతున్న ప్రదేశాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**రాజాపూర్,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** తమ పంట పొలాల్లో మట్టిని తోడుతూ ఇసుక వ్యాపారులు మట్టిని ఫిల్టర్ చేసి కృత్రిమ ఇసుకను తయారు చేస్తూ టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా ఇసుకను పలు ప్రాంతాలకు తరలిస్తున్నారని రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు రైతులు శనివారం మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుకను తోడుతున్న ప్రదేశాన్ని మీడియాకు చూపిస్తూ ఇసుక వ్యాపారులపై వారు మండిపడ్డారు. రెవెన్యూ పోలీస్ యంత్రాంగానికి విన్నవించినా ఇసుక వ్యాపారం ఆగడం లేదని తాము ప్రశ్నిస్తే తమపై దాడులకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. మండల స్థాయి జిల్లాస్థాయి అధికారులు స్పందించి రాజాపూర్ మండలకేంద్రం నుండి తరలుతున్న అక్రమ ఇసుకకు అడ్డుకట్ట వేయాలని మండల కేంద్రానికి చెందిన పలువురు రైతులు అధికారులను వేడుకుంటున్నారు. ఈ విషయమై మండల, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోయినా అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ తమ పంట పొలాల్లో సైతం జెసిబిలు పెట్టి మట్టిని తోడుతూ ఇసుకగా తయారు చేస్తూ దర్జాగా వ్యాపారం కొనసాగిస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండలస్థాయి పోలీసు, రెవెన్యూ, జిల్లాస్థాయి అధికారులు సైతం స్పందించి రాజాపూర్ మండల కేంద్రం శివారులో గల దుందుభి వాగులో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సమీప పంట పొలాల రైతులు వేడుకుంటున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**చిన్నంబావి,సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన కురువ మల్లయ్య భార్య నాగమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించిందని చికిత్స నిమిత్తం ఆసుపత్రి ఖర్చులు సీఎం సహాయనిధి నుండి రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు చేయించడంతో ఆదివారం నాగమ్మ కుటుంబానికి చెక్కును గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్యాతూరి రాముడు, బత్తుల నారాయణ, కుమ్మరి బిచ్చన్న, ఎస్. పెద్దగాలెన్న, బాలస్వామి, మహేష్, బాలరాజు అందించారు.

## ఎడ్ల బండిపై వినాయకుడి ఊరేగింపు

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న బొజ్జ గణపయ్యను ఆదివారం దామరగిద్ద మండల కేంద్రంలో దేవినగర్ యూత్ ఆధ్వర్యంలో నిమజ్జనం చేశారు. అంతకు ముందు కాడెద్దుల ఎడ్లబండిపై వినాయకుడిని గ్రామ పురవీధుల గుండా భక్తి పరవశమైన పాటలు పాడుతూ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామ ఊరచెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో యువకులు, భజన మండలి సభ్యులు తదితరులు ఉన్నారు.

## చైర్మన్‌కు ఘన సన్మానం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:**ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్‌గా నియమితులైన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డిలు మహబూబ్‌నగర్ క్యాంప్ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల పరిధిలోని మద్దెబీడ్ గ్రామంలో ఆదివారం ఈ వినాయక నిమజ్జనం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వినాయకులను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సమీపంలో ఉన్న ఎరువుల్లో నిమజ్జనం చేశారు. ఆయా యువజన సంఘం ఆధ్వర్యంలో చేసిన అలంకరణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు ఉన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** చారకొండ మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. చారకొండ ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... శనివారం రాత్రి 100 డయల్‌కు వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం రావడంతో వెంటనే మండల కేంద్రంలోని వెంకటేష్ హర్డ్‌వేర్ షాప్ వద్ద బీటీ రోడ్డు వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించామన్నారు. వంగూరు మండల కేంద్రానికి చెందిన నారమోని శ్రీను (40) గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తలకు బలమైన గాయాలై మృతిచెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించామని ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడి భార్య సుశీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.



వట్టెంలో నిమజ్జనానికి తరలిన ప్రశాంత్‌నగర్ కాలనీవాసులు

## బై..బై..గణేశా..వట్టెంలో ఘనంగా నిమజ్జనం

**బిజినేపల్లి, సెప్టెంబర్15, ప్రభాతవార్త:** తొమ్మిది రోజుల వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. బిజినేపల్లి మండలం వట్టెం గ్రామంలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో ఎడ్లబండిపై వినాయకుడిని నిమజ్జనానికి తీసుకెళ్లారు. సాకలి శివ,వడ్డే శేఖర్, సొంట శ్రీకాంత్, యాదియాదవ్, రాజ్‌కుమార్, రమేశ్‌రాగి పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో అరుణమ్మను సన్మానిస్తున్న మహిళలు,ఉత్సవ కమిటీ సభ్యులు



జడ్చర్లలో అరుణమ్మను సన్మానిస్తున్న మహిళలు,ఉత్సవ కమిటీ సభ్యులు

## తొమ్మిదో రోజు ప్రత్యేక పూజలు

### మహబూబ్‌నగర్, జడ్చర్లలో ఎంపీ అరుణమ్మ పూజలు

**మహబూబ్‌నగర్,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:** వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఎంపీ డీకే అరుణ వినాయక మహబూబ్‌నగర్, జడ్చర్లలో మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రివరకు ఆయా వినాయకుడి మండపాల వద్ద కాలనీవాసులను కలుస్తూ, అన్నప్రసాదాలు పంపిణీ చేస్తూ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీని మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. మెవెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొంగలి శ్రీకాంత్, జడ్చర్ల పట్టణాధ్యక్షుడు నాగరాజు, నాయకులు మల్లేష్, సూరి,గోనెల రాధాకృష్ణ పాల్గొన్నారు.